


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 24 జూన్ 2025 12 పేజీలు


# అత్యవసర సేవలకు డయల్ 112

- అన్ని సేవలకు ఇకపై 112కు కాల్
- ప్రజల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా చర్యలు
- ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం




**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా అన్ని అత్యవసర సేవల కోసం ఒకే నంబర్‌గా 'డయల్ 112' రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకవచ్చింది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర నంబర్ 112ను అమలులోకి తెచ్చింది. ఇది వరకు ఉన్న పోలీస్ 100, ఫైర్ 101, మెడికల్ 108, చైల్డ్ 1098 వంటి అన్ని సేవలకు ఇకపై 112కు కాల్ చేయవచ్చు. జీపీఎస్ ద్వారా ప్రదేశాన్ని గుర్తించి.. అధికారులు త్వరగా సంఘటన స్థలానికి చేరుకుంటారు. ఇకపై.. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా.. ప్రజలు కేవలం 112కు ఫోన్ చేస్తే సరిపోతుంది. ఈ వ్యవస్థ ప్రజలకు సహాయాన్ని చేరువ చేయడమే కాకుండా.. అత్యవసర సమయాల్లో వేగవంతమైన స్పందనను అందిస్తుంది.

2లో

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్
- మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు
- జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2లో

## ఎస్.హెచ్.జీ సభ్యులకు
# సిరిసిల్ల చీరల పంపిణీ గర్వకారణం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మహిళల ఆత్మగౌరవంతో కట్టుకునేలా నాణ్యమైన చీరలు సరఫరా
- సిరిసిల్ల ఇందిరానగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన ఉత్పత్తుల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్లలో సిద్ధం చేస్తున్న చీరలు పంపిణీ చేయనుండడం గర్వకారణమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఆత్మగౌరవంతో కట్టు కునేలా నాణ్యమైన చీరలు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణంలోని ఇందిరానగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి చీరల నాణ్యతను

(మిగతా 2లో)



## మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు
# ప్రణాళిక బద్ధంగా చర్యలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు నాటవద్దు
- వన మహోత్సవం, ప్రోటోకాల్‌పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

2లో

## అత్యవసర సేవలకు...

# డయల్..112..

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

ఇది రాష్ట్ర భద్రతా వ్యవస్థలో ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది. రెండు నెలల వరకు పాత నంబర్లకు కాల్ చేసినా 112కు అనుసంధానం అవుతుందని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఈ నంబర్‌పై అవగాహన కల్పించనుంది. ఇది కేవలం ఒక ఫోన్ నంబర్ మాత్రమే కాదు, అత్యవసర కాల్స్‌ను ఒకే కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసే సమగ్ర సాంకేతిక వేదిక. ఈ వ్యవస్థలో GPS (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) ట్రాకింగ్ సామర్థ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఎవరైనా 112కు ఫోన్ చేసిన వెంటనే, వారి ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించి.. సమీపంలో అందుబాటులో ఉన్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను తక్షణమే సంఘటన స్థలానికి పంపేలా ఈ వ్యవస్థను రూపొందించారు. ఇదివరకు ఉన్న డయల్ 100 ద్వారా పట్టణ ప్రాంతాల్లో సగటున 10 నిమిషాల్లో చేరుకుంటుండగా.. 112తో ఈ సమయాన్ని 8 నిమిషాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. అత్యవసర సమయంలో వివిధ నంబర్లను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. ఏ రకమైన ఆపద వచ్చినా.. ఒకే నంబర్‌కు కాల్ చేయడం ద్వారా పోలీసులు, అగ్నిమాపక దళం, వైద్య సిబ్బంది, ఇతర సంబంధిత అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రాణాలను, ఆస్తులను కాపాడ టంలో కీలకమైన సమయాన్ని ఆదా చేస్తుంది. తెలంగాణ పోలీస్ శాఖ ఈ నూతన వ్యవస్థపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. సోషల్ మీడియా మాధ్యమాలు, ఇతర ప్రసార సాధనాల ద్వారా Dial 112 ' ప్రాముఖ్యతను, వినియోగాన్ని వివరిస్తారు. ట్రాఫిక్ కూడళ్ల వద్ద, ప్రజా సమూ హాలు ఉండే ప్రదేశాల్లో పోస్టర్లను, బ్యానర్లను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా.. పోలీసు అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బందికి ఈ వ్యవస్థపై ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. తద్వారా వారు నూతన సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోగలరు.. విపత్తు నిర్వహణ, నేర నియంత్రణలో ఇది ఒక బలమైన సాధనంగా నిలుస్తుంది. భవిష్యత్తులో.. ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించి, అత్యాధునిక సాంకేతికతలను అనుసంధానించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మొక్కలు నాటే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత/విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా నాంది పలికినట్లైంది," అన్నారు.జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా చేపడతామన స్పష్టం చేశారు. యువతలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు.ఈ సందర్భంగా గా కలెక్టర్ , ఎస్పీ సిబ్బంది తో కలిసి "జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు...మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండి" అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన I AM ANTI DRUG SOLDIER అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ,ఎస్పీ ఇతర అధికారులు సిబ్బంది ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పి రఘు చందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,కరుణాకర్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్.హెచ్.జీ సభ్యులకు సిరిసిల్ల చీరల పంపిణీ గర్వకారణం

*(మొదటి పేజీ తరువాయి)*

పరిశీలించారు. అనంతరం చీరల ఉత్పత్తుల సేకరణ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, నేతన్నల, రైతన్నల సంక్షేమం ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను వానాకాలం పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు.నేతలను సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కలెక్టర్ నుంచి చేనేత జౌళి శాఖ మంత్రి, ముఖ్యమంత్రి వరకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పెండింగ్ బకాయిలను కూడా తమ ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగంలో తయారయిన ప్రతి బట్ట ఆర్డర్ చేనేత కార్మికులకు అందిస్తున్నామని, డబ్బుకు వెనకాడకుండా కమిటీ వేసి మహిళలకు మెరుగైన చీరలు అందించేలా ప్రభుత్వం నిర్ణయించి, ఆర్డర్ ను ప్రభుత్వం చేనేత కార్మికులకు అందించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు సిరిసిల్లలో తయారుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు, ఆసాములకు చేతి నిండా పని కల్పించడంలో ప్రభుత్వానికి ఆత్మసంతృప్తి ఉందని అన్నారు.చేనేతలకు ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని, నూలు సబ్సిడీ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచేలా మంచి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. 4 కోట్ల 30 లక్షల మీటర్ల చీరల ఉత్పత్తి లక్ష్యం ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని అన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యుత్ బకాయిల సమస్య కూడా పరిష్కరించుకున్నామని అన్నారు. నేత కార్మికులను, పవర్ లూమ్ రంగానికి కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజల దశాబ్దాల కల నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ధార్మిక కార్మిక క్షేత్రంగా నిలిచిపోతుందని అన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో ఇప్పటి వరకు 150 కోట్ల రూపాయలను వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. 47 కోట్ల 98 లక్షల రూపాయల కలెక్టర్ ఖాతాలో జమ చేసే అభివృద్ధి పనులు వేగవంతం చేశామని అన్నారు. ఆలయ అభివృద్ధికి రాజన్న అనుమతి లభించిందని, 76 కోట్లతో ఆలయం 4 ఎకరాలకు విస్తరణ పనులు టెండర్లు పిలిచామని అన్నారు. పద్మశాలి భవన్ కు ప్రభుత్వం 5 కోట్ల, 3 కోట్ల రూపాయల సంఘాల నుంచి సేకరించి నిర్మించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,సిరిసిల్ల చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన చీరల ఆర్డర్ ను సకాలంలో పూర్తి చేసి అందించాలని తెలిపారు. జూన్ నెలాఖరు నాటికి సగం ఆర్డర్ డెలివరీ పూర్తి చేయాలని, చేనేత కార్మికులకు అవసరమైన నూలు వేములవాడ డిపో నుంచి తరపున అవుతుందని, కార్మికులు అందించిన చేనేత చీరలను ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేస్తుందని, చీరల ఆర్డర్ తరపున పూర్తి చేసిన వెంటనే ప్రభుత్వం సంబంధిత నిధులను విడుదల చేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఆర్డర్ ను చేనేత కార్మికులంతా విజయవంతంగా పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, ప్రోటోకాల్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 30 లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి శాఖ ఎక్కడ మొక్కలు నాటుతున్నామో స్థలాల ఎంపిక వచ్చే సోమవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్, కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శాఖ మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రోటోకాల్ కింద ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరిని ఆహ్వానించారో వివరాలతో కూడిన నివేదికను ప్రతి శాఖ అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ పరిధిలో పెండింగ్ ఫైల్స్ వివరాలను అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు మృతి

### - జర్నలిస్టుల పరామర్శ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ జర్నలిస్టు చిర్ర సుదర్శన్ గౌడ్ (55) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం హుస్నాబాద్‌లో జరిగిన ఓ శుభకార్యానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి కందకంలో పడి మృతి చెందినట్లు వారు తెలిపారు. ఎల్కతుర్తి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన చిర్ర సుదర్శన్ గత పదిహేను సంవత్సరాలుగా హుజురాబాద్ కేంద్రంగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. మృతి చెందిన పాత్రికేయుని కుటుంబ సభ్యులకు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, చంద్రశేఖర్ లతో పాటు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, జర్నలిస్టులు పరాంకుశం కిరణ్ కుమార్, ఆల్లె నరేందర్, నంబి భరణి కుమార్, మక్బుద్, బొడ్డు శీను, ముష్కె శ్రీనివాస్, మాచర్ల రాజు గౌడ్, నిమ్మటూరి సాయికృష్ణ, వేల్పుల సునీల్ కుమార్, కేదాసి శ్రీధర్, తిరుపతి, టేకుల సాగర్, సమ్మెట సతీష్, మండల యాదగిరి, కొండాల్ రెడ్డి, బాబురావు, తిరుపతి రెడ్డి, నరసింహా రెడ్డి, తాటిపాముల దేవేందర్, కుడికాల సాయిలు, నాగవెల్లి రాజు, మంతెన కిరణ్, చిర్ర కిషన్, గోస్కుల రాజు తదితరులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 24 జూన్ 2025 3


# డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం- ఉజ్వల భవిష్యత్తు నిర్మిద్దాం

### - జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే - మాదకద్రవ్యాల దుర్వినియోగం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడం ద్వారా భావి తరాలకు ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగీతే పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం–అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 2కే రన్ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చావుకునుండి ప్రారంభమై బతుకమ్మ ఘాట్ వరకు కొనసాగిన ఈ 2కే రన్ లో విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని డ్రగ్ రహిత సమాజం నిర్మిద్దామని నినదించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మారిని నిర్మూ లించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.యువత గంజాయి లాంటి మత్తు



పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరం గా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని కోరారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి, మాధకద్రవ్యాల వలన కలుగే అనర్ధాలపై అవ గాహనకల్పించాలన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత, ప్రజలు పోలీసువారికి సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం–అక్రమ రవాణా అవగాహన వారోత్సవాలలో భాగంగా జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాధకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలపై పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాల నిర్మూ లన దుర్వినియోగం పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగస్వామ్యం చేపడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు మొగిలి, నాగేశ్వరరావు, నటేష్,మధుకర్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రామ్మోహన్, శ్రీకాంత్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.




## పద్మశాలి సమాజానికి సహకరిస్తున్న ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు

**- సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక పద్మశాలి సామాజిక వర్గం ఉన్న సిరిసిల్ల పట్టణంలో పద్మశాలి సమాజానికి అన్ని విధాలుగా సహకరిస్తున్న ప్రభుత్వ పెద్దలకు పద్మశాలి సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ మాట్లాడుతూ గత కొంతకాలంగా సిరిసిల్ల పట్టణంలో నిర్మాణం జరుగుతున్న మార్కండేయ దేవాలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం తరపున సహకరించేందుకు నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు ప్రారంభమై ఆగిపోయిన పద్మశాలి సంఘ భవనం, కల్యాణ మండప నిర్మాణాలను కూడా కొనసాగించేందుకు ప్రభుత్వం తరపున నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సుమారు 9 కోట్ల వ్యయంతో ఈ నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సిరిసిల్ల పట్టణ పద్మశాలీలకు మేలు చేసే నిర్ణయం తీసుకోవడంలో చొరవ చూపిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లతోపాటు చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్లకు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షులు మోర రవి లతోపాటు చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్, గాజుల బాలయ్య, మహిళా పద్మశాలి సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ చెర్మన్‌గా గంట రమేష్ ఏకగ్రీవం..

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలకేంద్రంలో ని కరీంనగర్ డైరీ చెర్మన్ గా సోమవారం గంట రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా రాజేందర్ రెడ్డి , బరిగెల మహేష్ , గంట శ్రీనివాస్ కొంకటి నరసింహులు గుడికాడ రాములు మాదుగుల సంజీవ్ బోయిన గారి లింగం లక్కిరెడ్డి సుభాష్ రెడ్డి ముత్యంరావు లు ఎన్నికయ్యారు. నూతన చైర్మన్ ను సభ్యులు శాలువాలతో సన్మానించారు. డైరీ సభ్యుల సహకారంతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని చెర్మన్ గంట రమేష్ అన్నారు.

## ఆర్ఐ గోపికృష్ణపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి...

**- బీజేపీ మాజి మండల అధ్యక్షుడు గంట అశోక్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ గోపికృష్ణ పై చర్యలు తీసుకోవాలని జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు సోమవారం బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గంట అశోక్ వినతిపత్రం అందజేశారు. పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా తహసిల్దార్ కార్యాలయానికి వివిధ సర్టిఫికెట్లు, ధ్రువీకరణ పత్రాల కొరకై వస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ఆర్ ఐ గోపికృష్ణపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సానుకూలంగా స్పందించాడని గంట అశోక్ అన్నారు.

## ఘనంగా డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి..

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి స్మృతి దివస్ కార్యక్రమం మండల పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. అనంతరం వారి జ్ఞాపకార్థంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, ఉపాధ్యక్షులు లాకవత్ రాజు,మాదుగుల లింబాద్రి,బూత్ అధ్యక్షులు బానోత్ తిరుపతి, భుక్య గజన్, అజ్మీర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలకు బానిస కాకండి జీవితాలను చిత్తు చేసుకోకండి.

**మొక్కలను నాటే కార్యక్రమంలో సి.ఐ.వెంకటేశ్వర్లు.**

**సూర్య చందుర్తి**



యువత మత్తు పాదార్థలకు బానిసై జీవితాలు చిత్తు చేసుకోవద్దని చందుర్తి సి ఐ జి వెంకటేశ్వర్లు అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అదేశానురం నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ ద్వారా సోమవారం చందుర్తి మండలకేంద్రం లోని స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న సి ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యల నిర్ములనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యాంటీ డ్రాక్స్ నిర్ములన కార్యక్రమాలు ఈ నెల 20నుండి 26 వరకు రోజుకో కార్యక్రమం పోలీస్ శాఖ నిర్వహిస్తుందని ఇట్టి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గోని సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సై జె. రమేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి..

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం జన సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి స్వామి రాజ్, గుర్రం నాగరాజు గౌడ్ నర్సింలు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ స్వామి నర్సింలు శ్రీనివాస్ చారి నరేష్ సతీష్ శంకర్ నవీన్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## చందుర్తి ఎంపీడీవోగా రాధ

**సూర్య చందుర్తి.**



చందుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎల్. రాధ సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా అతను వెళ్ళిన తర్వాత ఇదే కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ కుమార్‌కు ఇంచార్జ్ ఎంపీడీవో గాబాధ్యతలు అప్పగించగా ఎంపీడీవో బాధ్యతలను ఆయన నిర్వర్తించారు సోమవారం రోజున నూతన ఎంపీడీవో గా రాధ బాధ్యతలు చేపట్టి విధులలో చేరారు.

## ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

**గ్రామస్తుల సహకారంతో 25 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరిక**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే 25 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి నాణ్యమైన విద్య గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులను ఆయా పాఠశాలలో నమోదు చేసుకున్నారు. గ్రామానికి చెందిన విద్యావంతులు ఉపాధ్యాయ బృందంతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు గురించి తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధనోపకరణాలచే విద్యా బోధన జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలలో అయితే పుస్తకాన్ని బట్టి పట్టే విధానంలో విద్యాబోధన జరుగుతుందని అందుకే ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అంటూ విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాల అంటే ఇష్టమనేటట్లు వారిని ఒప్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జువ్వాడి అనిల్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ విద్యావంతులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 24 జూన్ 2025



# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

**సూర్య,రాయికల్**



డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక శివాజీ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు శ్యాంప్రకాష్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కుర్మా మల్లారెడ్డి మాట్లాడుతూ భారతదేశ ముద్దుబిడ్డ ప్రముఖ జాతీయవాది డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర పరిస్థితులను ప్రపంచానికి అర్థం చేసే విధంగా ఉద్యమం నిర్వహించి,ఏక్ దేశమే ధో నిశాన్ అనే విధానం ధో ప్రధాన్ నహి చలేగా నహి చలేగా అంటూ,జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని కూడా అక్కడ ముఖ్యమంత్రి ప్రధాన మంత్రి అని పిలవాలని,మూడు రంగుల జెండాను మనం భారతదేశ పరిధిలో ఎగురవేస్తుంటే జమ్మూ కాశ్మీర్లో మాత్రం ప్రత్యేక మైనటు వంటి జెండా నిర్వహించుకోవచ్చు అని, ఆర్టికల్ 370 ద్వారా పాలకులు పెట్టిన ప్రత్యేక ఆర్టికల్ కు వ్యతిరేకంగా తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసారని, ఉద్యమం నిర్వహించి దేశాన్ని ఒకటి చేసి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి వెళ్లి మూడు రంగుల జెండా ఎగరవేస్తానన్న సమయంలో అక్కడ ఉన్నటువంటి షేక్ అబ్దుల్లా ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో నిర్బంధించి, అక్రమంగా వారిని జైల్లోనే హతం చేసినటువంటి సంఘటన భారతదేశ రాజకీయలను కుదిపివేసిందన్నారు. దీనికి నిరసనగా దేశం మొత్తం ఉద్యమించినటువంటి వ్యక్తులు అనేక మందిని భారత ప్రభుత్వం అరెస్టు చేయడం జరిగిందని, అనంతర కాలంలో భారతదేశానికి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా అయిన తర్వాత 370 ఆర్టికల్ రద్దు చేయడం ప్రత్యేక ప్రతిపత్తి తొలగించడం జమ్మూ కాశ్మీర్లో మూడు రాష్ట్రాలుగా చేయడం అనంతరం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం కారణంగానే జమ్మూ కాశ్మీర్ విముక్తి జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కుణారపు భూమేష్,బన్న సంజీవ్,ఉపాధ్యక్షులు కదార్ల శ్రీనివాస్,చికోటి ఎల్లా గౌడ్,అల్లే నరసయ్య,తాజా మాజీ ప్రధాన కార్యదర్శి కంబోజి రవి,జిల్లా కార్యవర్గ సభ్యులు కురుమ నారాయణరెడ్డి,సీనియర్ నాయకులు గోపాల్, జోగా గంగరాజం,మోహన్, లింగారెడ్డి,ఆసరి మల్లేష్, సురతాని మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు తోకల శంకర్,మచ్చ గంగరాజం, పరంకుశం వెంకటాద్రి, సింగని సతీష్, దాసరి సంతోష్, కురుమ ప్రేమ్ రెడ్డి, అందే శంకర్, కల్లెడ శేఖర్, పల్లికొండ నరేష్, గంట సుధాకర్, వాసం నరసయ్య, గంగాధర్, బూర్ల గంగన్న,దాసరి రవి,పరంకుశం వెంకటాద్రి, క్రాంతి కుమార్, సామర్ల శంకర్,బూత్ అధ్యక్షులు,పట్టణ నాయకులు,శక్తి కేంద్రం ఇన్చార్జులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు పెన్షనర్ల మెగా మెమోరాండం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కేంద్రప్రభుత్వం లోకసభలో ఇటీవల ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పెన్షనర్లు మెగా మెమోరాండం ను సమర్పిస్తూ ప్రధాన మంత్రికి పంపాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం లు మాట్లాడుతూ మెగా మెమోరాండం లో పేర్కొన్న అంశాలను వివరించారు. పెన్షనర్లను పాత,కొత్త పెన్షన్ దారులుగా విడదీయడము ఈ బిల్లులోని ముఖ్య విషయమన్నారు. ఈ బిల్లు చట్ట రూపంలో అమల్లోకి వస్తే పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని,ఆ బిల్లును రద్దు చేయడానికి సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించడానికి సంసిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు, కే.సత్యనారాయణ, సం యుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానం దం,కార్యదర్శి రాజ్ మోహన్, కోశాధికారి లక్ష్మీ నారాయణ, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, మెట్పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కే.గంగాధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, నాయకులు కొక్కు నారాయణ, దేవేందర్ రావు, ఎం.డి. ఇక్బాల్, మనోహర్, కరుణ,విజయలక్ష్మి, జిల్లా, డివిజన్,మండలాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 21 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసిన యూనిట్ల పరిశీలన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సెర్ప్, ఐకేపీ ద్వారా బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, గ్రామ సంఘాల ద్వారా మహిళా సంఘాల సభ్యులు రుణాలు తీసుకొని ఆయా ఆదాయ భివృద్ధి యూనిట్లను ఏర్పాటు చేసు కొని ఉపాధి పందుతున్న క్రమంలో ఆ యూనిట్లు ఎలా నడుస్తున్నాయి, మార్కెటింగ్ సౌకర్యం, ఆదాయాలు, వ్యాయాలు, లాభాలు, నాణ్యత ప్రమా ణాల్లో వినియోగదారుల సంతృప్తి తదితర అంశాలను రూరల్ మండలంలో పలు యూనిట్లను సోమవారం పరిశీలించారు. అందులో భాగంగా అంత ర్గం గ్రామానికి చెందిన మహిళా సభ్యురాలు లాగిశెట్టి. శ్రవంతి కి చెందిన బ్యూటీ పార్లర్, ఇమిటేషన్ జ్యుయేల్లరి యూనిట్ ని జగిత్యాల లో పరిశీలి ంచడం జరిగింది. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి యూ నిట్ల ఏర్పాటు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఏదుగుతున్న విధానం, ఇంకా భవిష్యత్ ప్రణాళికలు ఏ విదంగా ఉండాలి అనే అంశాలను సభ్యుల ను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని మండల సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వోదెల. గంగాధర్ అన్నారు. అంతకు ముందు హస్నాబాద్, అంతర్గం, పొలాస, హైదర్ పల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో లక్ పతి దీదీ యాప్ నమోదు, ఉల్లాస్-టాస్ యాప్ నమోదు, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2025 సర్వే తదితర అంశాలను ఆయా గ్రామాల్లో చేస్తున్న విధానాన్ని పరిశీలిం చడం జరిగింది.సీ. సీ. లు పి. గంగారాం, బి. రవీందర్, పి. విద్యాసాగర్, బి. మరియా, జి. శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు. సత్తవ్వ, వి. ఓ. ఏ. లు విజయ, పావని, మాధవి,భాగ్యలక్ష్మి, లావణ్య, యమున, రమ, రూరల్, అర్బన్ మండలాల వి. ఓ. ఏ. లు, మహిళా సంఘాల సంభ్యులు ఆయా గ్రామాల్లో పాల్గొనడం జరిగింది.

## అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా 2 కే రన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో గల మిని స్టేడియం గ్రౌండ్ లో సోమ వారం ఏర్పాటు చేసిన 2 కే రన్ ను అదనపు కలెక్టర్ బి ఎస్ లత జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఒలి ంపిక్ జ్యోతిని పట్టుకుని 2 కే రన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో రాము, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కోరుకంటి రవి కుమార్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ బారిన పడవద్దు

**- అవగాహన కార్యక్రమంలో సిఐ నీలం రవి**

**సూర్య మల్యాల**



యువత డ్రగ్స్ బారిన పడవద్దని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మల్యాల సిఐ నీలం రవి అన్నారు. సోమవారం మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల యాంటీ డ్రగ్స్ అవగాహన లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వలమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు పోకుండా మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్సై నరేష్ కుమార్, ప్రిన్సిపల్ శివరామకృష్ణ కాలేజీ లెక్చరర్లు తదితరుపాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 61 పిర్యాదు లు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండల జిల్లా పరిషద్ పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య - కథలాపూర్**




మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అర్జున్ ఆద్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం మండల ప్రజా పరిషద్ పాఠశాల లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎ ఎం వో రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారయణ రెడ్డి లు పిల్లలచే సరస్వతి దేవి చిత్ర పటం ముందు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లొకిని శ్రీనివాస్, అంబారీ పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కిషన్ రావు, భూషణ్ రావు పేట, చింత కుంట, పోతారం,గంబీర్ పూర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నల్ల రాజయ్య, రవి, నరహరి, సుధాకర్, కోరట్ల ఎం ఎన్ ఓ మార్గం రాజేంద్ర ప్రసాద్, సి ఆర్ పి లు రాజేందర్, గణేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికి కృషి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య ఎలిగేడు**



గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రం నుండి గర్రెపల్లి వరకు రూ. 6 కోట్ల నిధులతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. గత బీఆర్ఎస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. నియోజకవర్గంలో గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌలభ్యం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకున్నామని చెప్పారు. త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఏడాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తాం అని తెలిపారు. కాగా రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంటాక్ట్ రును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్నా ఆర్ అండ్ బి ఎ ఈ లు శ్రీనివాస్, రాహుల్, అనిల్,పవన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సామ రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, అర్షణపల్లి వెంకటేశ్వర్ రావు, కోరకంటి వెంకట్వేశ్వర్ రావు, నరహరి సుధాకర్ రెడ్డి, తాటిపల్లి రమేష్ బాబు, బూర్ల సత్యం, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, రాంచంద్రం రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ విద్యాసంస్థల నుంచి విద్యార్థినిలకు ఆహ్వానం

**-కొత్తగూడెం మహిళా జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలు ప్రవేశాలు ప్రారంభం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నడపబడుతున్న మహిళా జూని యర్ కళాశాల, మహిళా డిగ్రీ కళా శాల, పీజీ కళాశాల కొత్తగూడెం విద్యా ప్రాంగణాలు, ఉత్తమ వసతులు మరియు అర్హత కలిగిన అధ్యాపకు లతో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలుగా కొనసాగుతున్నాయి. డా.ఏ.దేవికా హెచ్ఓడి కంప్యూటర్ సైన్స్, కె. ఆషా జ్యోతి, లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్, మహి ళా డిగ్రీ కళాశాల కొత్తగూడెం, టి.నాగమ్మ లెక్చరర్ జూనియర్ మహిళా కళాశాల కొత్తగూడెం లు సెక్టార్ 3 స్కూల్ 8 ఇంక్లైన్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సింగరేణి సంస్థ లోని విద్యా, విధానం వసతులు తదితర వివరాలను తెలియజేశారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల లో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవ, కృషి, సహకారంతో ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ గుండా శ్రీనివాస్ సారథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతాశారద, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.సంధ్యారాణి ల ప్రత్యక్ష పర్యవేక్షణలో సుశిక్షితులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యని విద్యార్థినులకు ప్రయోజనకరంగా మార్చడంలో కంప్యూటర్ నాలెడ్జ్ ఆధారిత కోర్సులు ఎంతో ఉపయోగకరమని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి కోర్సుల ద్వారా విద్యార్థినుల్లో మెరుగైన విశ్లేషణాత్మక ధోరణుల పెంపుతో పాటుగా అనేక రంగాల్లో పలు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. అలాగే చైర్మన్ ప్రోద్బలంతో యునివర్శిటీ సిలబస్ కు సంబంధం లేకుండా ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగింది. దీని వల్ల కమ్యూనికేషన్ స్కిల్ మెరుగవుతాయని వారు అన్నారు. సింగరేణి విద్యా సంస్థలో చేరేవారు దోస్త్ ఆప్ ద్వారా సింగరేణి కళాశాలను ఎన్నుకొని మీ యొక్క పిల్లల ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయాలని వారు అన్నారు. అలాగే ఈ సంవత్సరం నుండి జూనియర్ కళాశాలలో నీట్, జె.ఇ,ఇ మెయిన్స్ సంబంధిత కోచింగ్ లను కూడా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

## బాలికల ఉన్నత పాఠశాల మంథనిలో వాటర్ కూలర్ ప్రారంభం

**సూర్య మంథని**



విద్యార్థులకు చల్లని తాగునీటిని అందించాలని ఉద్దేశంతో మంథనిలో హిందీ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శ్రీ లక్ష్మీ 36వేల విలువచేసే వాటర్ కూలర్ ను బాలికల ఉన్నత పాఠశాలకు బహుకరించారు. జిల్లా పర్యవేక్షణ అధికారి పీఎం షేక్ చేతుల మీదుగా ఈరోజు ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత , కొమురోజు శ్రీనివాస్, పోచయ్య, భరత్ రెడ్డి, బిరుదు మధు, సి.హెచ్.శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకృతి బాధ్యతను బజరంగదళ్ కార్యకర్తలు చేపట్టాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రకృతిని కాపాడే బాధ్య తను ప్రతీ బజరంగ దళ్ కార్యకర్త చేపట్టా లని జిల్లా సహ సం యోజక్ జంజిపల్లి దిలీప్ పిలుపునిచ్చారు. సేవా సప్తాహం పేరుతో సోమ వారం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న దిలీప్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సేవా సప్తాహం పేరుతో వృక్షారోహణం మొక్కలునాటే కార్యక్రమాన్ని ప్రతీ యేడు బజరంగదళ్ నిర్వహిస్తుందన్నారు. ధర్మ రక్షణలో భాగంగా ప్రకృతిని కాపా డుకునే పని కూడా విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ చేపట్టిందని, దేవి దేవతలను, ధర్మ గ్రంధాలను కాపాడుకు న్నట్టే ప్రకృతిని కాపాడుకోవా లని అన్నారు. సృష్టిలోని పంచభూతాలని దేవత లగా భావించే హిందూ సమా జం ప్రకృతిని కాపాడే కార్యక్రమాలో విరివిగా పాల్గొనాలని కోరారు. పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ సహజ సిద్ధమైన జీవన విధానాన్ని తీర్చిదిద్దే కార్యక్రమంలో హిందూ సమాజం ముం దుండాలని సూచించారు. సేవా, సురక్షా, సంస్కార్ నినాదాన్ని ప్రతి కార్య కర్త పాటిస్తూ, ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని బజరంగ దళ్ కార్యకర్త ప్రతీ ఒక్కరు 3మొక్కలు నాటాలని దిలీప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో బజరగదళ్ గ్రామ సంయోజక్ అభిరామ్, బన్నీ, అఖిల్, అభి, రాహుల్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పర్యావరణ పరిరక్షణ మున్సిపల్ కోకన్వీనరుగా రవీందర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ పర్యావరణ పరిరక్షణ పెద్దపల్లి మున్సిపల్ కో కన్వీనరుగా మేరుగు రవీందర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ జంగ చక్రధరరెడ్డి సోమవారం నియామ క ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, పార్టీ ఇచ్చిన కార్యక్రమాల విజయవ ంతానికి కృషి చేస్తానని అన్నారు. దేశప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ మూడవ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, అందుకోసం ఆయన చేసిన శ్రమ అద్వితీయమైనదని తెలిపా రు. ఆయన బాటలోని జిల్లా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రవీందర్ స్పష్టం చేశారు. కాగా, తన నియామకానికి సహక రించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా కన్వీనర్ జంగా చక్రధరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వయోవృద్ధుల కేర్ సెంటర్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వయో వృద్ధుల డే కేర్ సెంటర్ నిర్వహణకు ఆసక్తి గల వారు జూన్ 30 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సోమవారం తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలోని వయో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్ ను ప్రభుత్వం మంజూరు చేసిందని, పెద్దపల్లి పట్టణంలో డే కేర్ సెంటర్ నిర్వహించడం జరుగుతుందని, దీనిని రిజిస్ట్ రిజిస్టర్ అయిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్లకు అప్పగిస్తామని, 100 శాతం ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.డే కేర్ సెంటర్ నిర్వహణ సామర్థ్యం ఆసక్తిగల సీనియర్ సిటిజన్ అసోసియేషన్స్ జూన్ 30 సాయంత్రం ఐదు గంటల లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కలవచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ నందు గల యాదవ సంఘం భవనంలో డైరెక్టర్ లు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 55 మంది పాల్గొనగా టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 25 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ డాక్టర్ భాస్కర్, మడేకర్ ఐ హాస్పిటల్ రేకుర్తి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కళాధర్ రెడ్డి, డైరెక్టర్ మేకల మారుతి యాదవ్, క్లబ్ సభ్యులు పరంకుశం శ్రీనివాస చారి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది

**-ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-3 ఏరియా లోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 05 గురికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, సాయి కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలైతే సర్వస్వం కోల్పోతారు

## - ఎక్సైజ్ సి ఐ అశోక్ కుమార్

**సూర్య, చొప్పదండి**




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలు 2025 లో భాగంగా హెచ్ ఎం పైడిపల్లి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఎక్సైజ్ కరీంనగర్ రూరల్ సీఐ ఎస్. అశోక్ కుమార్,చొప్పదండి మండల విద్యాధికారి పి.మోహన్, ఏ.సంపత్ చైల్డ్ హెల్ప్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు.ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యం వాడటం వలన చెడు వ్యసనా లకు లోనై చదువులు వదిలి , సర్వస్వం కోల్పో యి నిర్భాగ్యులవుతున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్స్టాన్సెస్ చట్టాన్ని చేసిందని , మత్తుమందు కలిగినా, దానిని పండించినా, వ్యాపారం చేసినా కఠినంగా శిక్ష అర్హులు అవుతారని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యసన పరుల్ని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు,మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కాపాడవచ్చునని తెలిపారు. విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉండి మంచిగా చదువుకో వాలని, అలాంటి వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండల విద్యాధి కారి మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో కాన్షియ స్నెస్ క్లబ్, ప్రహరీ క్లబ్బులు తరగతికి ఇరువురు విద్యార్థులతో మొత్తం పదిమంది విద్యార్థులతో ఒక ఉపాధ్యాయుని ఇన్చార్జిగా ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయడం అయిందని తెలిపారు.ఏ. సంపత్ మాట్లాడుతూ బాలబాలికలు మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని మీ చుట్టు పక్కల గల వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, పరిచయం లేని నూతన వ్యక్తులు ఎవరైనా ఏమిచ్చినా తీసుకోకూడదని తెలిపారు. సెల్ఫోన్ లకు వ్యసనంగా మారకూడదని , ఆప్స్ డౌన్లోడ్,ఫోన్ వాడకం లో స్పృహ (కాన్షియస్నెస్) తో ఉండాలని తెలిపారు. మిమ్ములను ఎవరైనా వేధించిన 1098 కు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాన్షియస్ క్లబ్ ఇన్చార్జ్ కానిగంటి రాజమౌళి, పాఠశాల ఉపాధ్యాయులు హరిత, వెంకటేశ్వరరా వు, శ్రీకాంత్, ఉమాదేవి , ప్రార్థన, అనిత, లక్ష్మి, చంద్రశేఖర్, కిషన్, మీనాక్షి, సిఆర్పి అశోక్, పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి ,విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### - ఎస్సై ఎల్లా గౌడ్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం పోలీస్ శాఖ అధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వి నియోగం అక్రమ రవాణా అవగా హన వారోత్సవాలు భాగంగా సోమవారం ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్లా గౌడ్ మాట్లాడుతూ..యువత చెడు అలవా ట్లకు దూరంగా ఉండాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ తహశీ ల్దార్ ముక్తార్ పాషా, ఎస్సై ఎల్లా గౌడ్, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు రంజిత్ కుమార్,సక్కారం, బిట్ ఆఫీసర్ కిరణ్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.అశోక్ ఉన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు

**సూర్య కరీంనగర్**




స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారిని పర్విన్ హాజరై డ్రగ్స్ పై. విదార్థులకు దిశానిర్దేశం చేశారు. అలాగే నశముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ అధికారిని మాలతి గారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి వివరిం చారు.ఈ సందర్భంగా కళాశాల సీనియర్ అధ్యాపకులు కనకయ్య అంతర్జా తీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞను విదార్థుల చేత చేయించా రు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారి డా. జి. వేంకటరాజిరెడ్డి, ఎజియంసి- హేమలత,ధన్ రాజ్, నిత్య, కృష్ణవేణి, శ్రీనివాస్, మమత,మాధవీలత, అక్షయ, రుచిత,పద్మజరాణి,జ్ఞానిక,విద్యార్థులు పాల్గొన్నారు.

## 25 నుండి శాఖాంబరీ ఉత్సవాలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగునూర్లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా ఈనెల 25 నుండి జూలై 10 వరకు శాఖాంబరీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్ తెలిపారు. 25న అమావాస్య సందర్భంగా ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయంలోని దుర్గాభవానీ అమ్మ వారికి ఫలపంచామృతాభిషేకం, విశేష పూజలు, ధ్వజారోహణం కార్యక్రమాలు జరుగుతాయని ఆయన పెర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో రోజుకొక్క కూరగాయాలతో అమ్మవారిని అలంకరిస్తారని ఆయన తెలిపారు. జూలై 4న చండీహెూమం, పూర్ణాహుతి, 10న గురుఫౌర్ణమి పురస్కరించుకుని వ్యాసపూజ, అమ్మవారికి పల్లకిసేవ, సహస్ర దీపాలంకరణ, ఉయ్యాల సేవ, విశేష పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. శాఖాంబరీ చివరి రోజైన 10వ తేదీన అమ్మవారిని 54 రకాల కూరగాయలతో అలంకరిస్తారని ఈ ఉత్సవాలలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలల్లో విద్యను అందించాలి

### - మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి.

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని సోమవారం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చైర్మన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు బోధించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యపెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు .ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో రుచికరమైన మధ్యాహ్న భోజనంతోపాటు, రెండు జతల యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.స్పోకెన్ ఇంగ్లిష్,రీడింగ్ కార్నర్, స్పోర్ట్స్ తో విద్యార్థులకు విద్యనం దిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోనె శివరాం తెలిపారు. పాఠశాలలో 60మంది విద్యార్థులు ఉన్నారని,ఇద్దరూ రెగ్యులర్ ఉపాధ్యాయులు,ఇద్దరు డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయులు మొత్తం నలుగురు ఉపాధ్యాయులు ఉన్నట్లు చెప్పారు.ఈ సంవత్సరం కొత్తగా 17మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకొని పాఠశాలకు వస్తున్నారని సంతోషం వ్యక్త చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొనె శివరాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగె పరశురాములు,ఉపాధ్యాయులు విజయలక్ష్మి,సరళ,మంగలు ఉన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### - చొప్పదండి ఎస్ ఐ నరేష్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్ లో ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మాదకద్ర వ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (ప్రపంచ మాదక ద్రవ్యాల దినోత్సవం) నిర్వహించారు.సోమవారం "మీ మనసును బాగు చేసుకోండి - ఒక చెట్టును నాటండి - మాదకద్రవ్యాలకు నో చెప్పండి''.ఈ కార్యచరణలో భాగంగా చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ వేణు, పోలీస్ స్టేషన్ స్టాఫ్ అందరు కలిసి మాధక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోసారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ యువత కానీ,విద్యార్థులు కానీ మాధక ద్రవ్యాలకు ధురంగా ఉండాలని సూచించారు.

## రాబోయే ఎన్నికల్లో ఎలబాకకి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

**సూర్య, వీణవంక**



ప్రజావాణిలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని కలిసి రాబోయే సర్పంచ్ ఎలక్షన్స్ లో ఎలబాక గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ వచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎలబాక మాజీ ఉప సర్పంచ్ పూట్ల దేవయ్య వినతి పత్రం ను అందజేశారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

**సూర్య, వీణవంక**



వీణవంక భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యం లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి నాయకులు చిత్ర పటానికి నివాళులు అర్పించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, సమ్మక్క గద్దెలు, ప్రభుత్వ స్కూల్, ఎస్సీ కమిటి హాల్ బూతు కు 11 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప దేశభక్తి, దూర దృష్టి గల నాయకు డు, విద్యవేత్త జాతీయ వాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఆయ న ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలందరూ నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహారాజు, మడికొండ వెంకటేష్, దామోదర్, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, కడమం చి యాదగిరి, దాసరపు అశోక్, దేవాల రెడ్డి, అభిలాష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ నీ.... స్వగ్రామంలో చేసిన అభివృద్ధి ఏంటి....?

### - కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ పటేల్

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వగ్రామమైన వీణవంక మండలంలో చేసిన అభి వృద్ధి ఎక్కడ....? అని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ మద్దుల ప్రశ్నించారు. కనీసం గా సొంతూరుని కౌశిక్ అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా సుమారు రెండేళ్లు ఉన్న, ఎమ్మెల్యేగా ఏడాది దాటుతున్నా నియోజకవర్గ అభివృద్ధిపై కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ను విమర్శించడానికి బిఆర్ఎస్ నాయకులకు నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి రూ. 1000 కోట్లు అని చెప్పి కనీసంగా నియోజకవర్గంలో పట్టించుకోకుండా, విదేశీ పర్యటనలు చేస్తూ కాలాన్ని వెల్లదీస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే జననేత ప్రణవ్ బాబు అని వెల్లడించారు. మరోసారి తమ జననేత ప్రణవ్ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## ఘనంగా ముఖర్జీ బలిదాన్ దివాస్

**సూర్య, హుజురాబాద్**



విద్యావేత్త బిజెపి నాయకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను సోమవారం హుజురాబాద్ లో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు అర్పించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన గొప్పత నాన్ని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పా టి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్, బిజెపి సీనియర్ నాయకులు అంకతి వాసు, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, గంట సంపత్, పోతుల సంజీవ్, కొలిపాక శ్రీనివాస్, బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, కోయల్కర్ బాలాజీ, బూత్ అధ్యక్షులు క్యాస వెంకటేష్, సబ్బని మాధవి, తాళ్లపల్లి దేవేంద్ర, బెజ్జంకి రవీందర్, ఈదులకంటి శ్రీనివాస్, కొడిమ్యాల పవన్ కుమార్, విక్రమ్, ప్రవీణ్, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ ప్రసాద్కు నివాళులు

**సూర్య కొత్తపల్లి**



భరతమాత ముద్దుబిడ్డ జన సంఘ్ వ్యవస్థాపకులు కీర్తి శేషులు డాక్టర్ శ్యామ ప్రసా ద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా 17 వ డివిజన్ కీర్తిశేష లు అటల్ బిహారీ వాజ్పేయి చౌక్లో స్వర్గీయ శ్యామ ప్రసాదం ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా బిజెపి పశ్చిమజోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి ప్రోగ్రామ్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జాతీ య భావ జాలంతో శ్యామా ప్రసాద్ ముఖర్జీజన సంఘ్ పార్టీని స్థాపించి కాశ్మీర్లో ఆనాటి పరిస్థితిపై ఏక్, దేశ్ మే,దో ప్రధాన్, ధోని షాన్, దో విధాన్ నహి చలేగే,నహి చలేగె , అంటూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు, కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,ధర్మారం వెంకటస్వామి , భగ్ాత్ సేన,బూత్ అధ్యక్షులు శీతాల రమేష్ చంద్ర ,బండ రాకేష్ ,మొగిలి లక్ష్మణ్ ,పోతు జగదీష్,, ఈ రెడ్డి తిరుమలరెడ్డి, అబ్బిడి మాధవరెడ్డి, బొం గోని పరశు రాములు, గోదారి నరేష్, వినీత్, రామచంద్రం, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు, అనంతరం దివస్ రోజు సందర్భంగా 17,18 డివిజన్ మొక్కలు నాటారు.

# ఒలంపిక్ క్రీడల ఔనత్యాన్ని చాటిన అల్ఫోర్స్ లో ఇ-టెక్నో స్కూల్

సూర్య కరీంనగర్



ఒలంపిక్ క్రీడలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, వీటి ద్వారానే దేశాల మధ్య సహాయం, సమన్వయాన్ని ఏర్పాటు చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో స్పూర్తిదాయకంగా నిర్వహింపబడినటువంటి అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా జ్యోతిని వెలిగించి పతాకావిష్కరణ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడలు చాలా పురాతనమైనవని, ఈ క్రీడల ద్వారా వివిధ దేశాల పట్ల సత్సంబంధాలు కొనసాగుతున్నాయని వివిధ దేశాల మధ్య వైరం ఉన్నప్పటికీ ఈ క్రీడల ద్వార సమసిపోతుందని, శాంతి స్థాపనకు మార్గం సుఖమం అవుతుందని తెలుపుతూ క్రీడల ద్వారా దేశ ఔనత్యాన్ని పెంపొందించడమే కాకుండా ఆర్థికంగా దేశానికి వనరులు పెరుగుతాయని ముఖ్యంగా ప్రజల యొక్క తలసరి ఆదాయం సైతం పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. మన దేశంలో భారతదేశ ప్రభుత్వం వారు అనేక సదుపాయాలతో పాటు పారి తోషకాలను సైతం ఇస్తున్నదని వీటన్నిం టిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకున్నట్లైతే క్రీడలలో అగ్రగామిగా ఉండవచ్చని అభిప్రాయం ద్దారు. పురాతన కాలంలో ప్రారంభమైన ఈ క్రీడ నేటికి వన్నె తగ్గకుండా ప్రతి సం? రెట్టింపు ఉత్సాహంతో సన్నాహకంగా నిర్వహిస్తు లోటుపాట్లను సరిచేసుకుంటు ఉత్తమంగా పాల్గొంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాయకత్వం వైపు ఒక అడుగు, అద్వితఇన్వెస్టిచర్ కార్యక్రమం 2025-26

సూర్య కరీంనగర్



2025-26 విద్యా సంవత్సరానికి గాను అద్వితఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమం గొప్ప గౌరవంతో, ఉత్సాహంగా జరిగింది. ఈ వేడుక శాస్త్రీయ నృత్యంతో కూడిన ఆహ్వాన గీతంతో మొదలై, దీపప్రజ్వలనతో విద్యా వెలుగుని ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ విద్యార్థి మండలి సభ్యులను మ్యానేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ బ్యాడ్జ్‌లు, శాశ్‌లు అలంకరించి గౌరవించారు. ప్రజాస్వామ్య మార్గంలో ఎంపికైన సభ్యుల్లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డెప్యూటీ హెడ్స్, స్పోర్ట్స్, డిసిప్లిన్, కల్చరల్, హౌస్ ప్రిఫెక్ట్స్ ఉన్నారు. చిన్న వయస్సులోనే నాయకత్వాన్ని ఎదిగించేందుకు జూనియర్ కౌన్సిల్‌కు కూడ ప్రాధాన్యత ఇవ్వబడింది. మ్యానేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సొగాని నిజాయితీ, పట్టుదలతో మార్గనిర్దేశకులుగా మారాలని విద్యార్థులను ప్రేరేపించారు. అకాడెమిక్ అడ్వైజర్ శాలిని విద్యా ప్రావీణ్యం కలిగిన విద్యార్థులకు బ్యాడ్జ్‌లు అలంకరించారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల ను ధైర్యంగా, మనోభావాలతో, నిబద్ధతతో ముందుకు నడిపించమని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ బృంద సమన్వయం, బాధ్యతపై దృష్టిపెట్టారు. బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఈ వేడుకను హృదయపూర్వకంగా అభినందించారు. ఇది సంప్రదాయాన్ని, నియమశీలతను, ఆధునిక విద్యా విలువలను సమపాళ్లలో సమన్వయ పరిచిన అపూర్వ వేడుకగా నిలిచింది. ఈ ఇన్వెస్టిచర్ కార్యక్రమం, ప్రతి విద్యార్థిని నైతికతతో కూడిన, బాధ్యతగల, క్రియాశీల నాయకుడిగా తీర్చిదిద్దాలనే అద్విత దృక్పథానికి ప్రతిబింబంగా నిలిచింది.



# ఘనంగా బలిదాన్ దివాస్

సూర్య జమ్మికుంట



జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మోత్కులగూడెం కృష్ణ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలో బలిదాన్ దివాస్ ను నిర్వహించారు ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు అని నినదించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలో అన్ని బూత్ లలో జాతీయ పార్టీ శ్రీఆదేశాల మేరకు నివాళులు అర్పించి, మొక్కలు నాటారురాజు మాట్లాడుతూ కాశ్మీర్ కి ప్రత్యేక స్వయంప్రతిపత్తి హోదా కల్పించడాన్ని వ్యతిరేకించి, ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు ఉండరని నినాదంతో కాశ్మీర్ పర్యటన వెళ్ళిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ ని కాశ్మీర్ రాష్ట్రంలోని షేక్ అబ్దుల్లా ప్రభుత్వం 13 మే 1953 లో అరెస్టు చేసి జైలుకు పంపిందని, నెల రోజుల వ్యవధిలోనే జూన్ 23 1953 లో జైలులో మరణించారు, జైలులో శ్యాం ప్రసాద్ ముఖర్జీ మరణం సహజమైనది కాదని మెడికల్ మర్డర్ గా డాక్టర్ నిర్ధారించారు, అతని మరణ వార్త విన్న యావత్ భారత దేశ ప్రజలు నిర్ఘాంతపోయారని, దేశ ప్రజలు సంతాపం తెలిపారని, దేశంలో కాశ్మీర్ విలీనం కోసం ప్రాణాలను బలిదానం చేశారని గుర్తుచేశారు, దీనిని స్ఫూర్తిగా తీసుకుని మోడీ ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి ఘనమైన నివాళులు అర్పించారని అన్నారు, ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, దండు కొమురయ్య, ఆవాల రాజిరెడ్డి, కంకణాల రామారెడ్డి, రావుల మహిపాల్, కొండాపర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, రాజు, తాటికంటి మల్లేష్, కేస స్వరూప, గంగాభవాని వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# డంపింగ్ యార్డ్ పనులు నిలిపివేయాలని ప్రజావాణిలో అఖిలపక్షం వినతి

సూర్య, హుజూరాబాద్



హుజూరాబాద్ మండలం సిర్సపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం చేపట్ట బోతున్న డంపింగ్ యార్డ్, విద్యుత్ ఉత్పత్తి కర్మాగారమును ప్రజల ఆరో గ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు నిలిపివే యాలని సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్, విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల సిర్సపల్లి తో పాటు చుట్టూ పది గ్రామాల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, శ్వాసకోశ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని, అనేక రకమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, రైతుల వ్యవసాయ భూములలో పంటలు పండించుకునే పరిస్థితులను కోల్పోతామని, భూసారం దెబ్బ తింటుందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, మండల వైస్ ఎంపిపి బండి రమేష్, సింగిరాల రామరాజు, చెన్నోజు రమేష్, ఎర్ర భిక్షపతి పాల్గొన్నారు.

# మత్తుతో దుష్పలితాలపై అవగాహన ఉండాలి

## - ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్

సూర్య, హుజూరాబాద్




యువతకు, విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కలిగి ఉండాలని హుజూరాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్ లో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, వాటి వల్ల అనేక దుష్ఫలితాలు ఉన్నాయని అన్నారు. మత్తు పదార్థాలు అలవాటు చేసుకోవడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. మంచి భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యుడు రమేష్, పాఠశాల కరస్పాండెంట్ వకులాభరణం వెంకటేశ్వర్లు, పరాంకుశం కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు సతీష్, రమ, షాహిన్, కుమారి, రాజయ్య, పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్య స్వామికి ఫలపంచామృతాభిషేకం

సూర్య కరీంనగర్




కృతికా నక్షత్రం సందర్భంగా సోమవారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయలో కొలువై ఉన్న ఉమాసుతుడైన శ్రీ వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు వేములవాడ ద్రోణాచారి భక్తులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - వొడితల ప్రణవ్ బాబు

సూర్య, హుజూరాబాద్



నియోజకవర్గంలోని అనారోగ్యానికి గురైన నిరుపేద అభాగ్యులకు వైద్య ఖర్చుల సహాయం కోసం సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ నియోజకవర్గం వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన 198 మంది లబ్ధిదారులకు రూ. 75,67,000 లక్షల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆలోచించే పార్టీ అని అన్నారు. వైద్య ఖర్చుల సహాయం కోసం ప్రభుత్వం వచ్చిన నాటి నుండి వేగంగా చెక్కులను అందిస్తుందని అన్నారు. హుజూరాబాద్ మండలంలో 31 మందికి, హుజూరాబాద్ పట్టణంలో 18 మందికి, జమ్మికుంట మండలంలో 22 మందికి, జమ్మికుంట పట్టణంలో 13 మందికి, వీణవంకలో 39 మందికి, ఇల్లందకుంటలో 21 మందికి, కమలాపూర్ లో 54 మందికి చెక్కులను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్ బాబు

సూర్య, వీణవంక



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన నల్ల కనకమ్మ ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని సోమవారం హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి మృతికి గల కారణాలను మృతుని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రణవ్ వెంట ఎండి సాహెబ్ హుస్సేన్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, సిద్ధపల్లి మహిపాల్ రెడ్డి, జడల శ్రీకాంత్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శీను బాబు నియామకం కావడం పట్ల హర్షం

సూర్య, హుజూరాబాద్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దుద్దిళ్ల శీను బాబు నియామకం పట్ల హుజూరాబాద్ యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శీను బాబును కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్, పంజాల అరవింద్, బొంకూరి కుమార్ సాయి, సాయి, వివేక్, త్రిషాంత్, సాయి తేజ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన నాయకులు

సూర్య, వీణవంక



వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో 93, 94 బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి గుడి వద్ద నాయకులు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో 93 బూత్ అధ్యక్షులు కర్రె నాని, కార్యదర్శి గోనెల పెద్దులు, 94 బూత్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి ఆర్థం శ్రీనివాస్, నిమ్మల రాయ సమ్మయ్య, ఆర్థం సాయి, రాయనావేణి తిరుపతి, కొలిపాక వేణు తదితరులు పాల్గొన్నారు.

# జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో డయేరియా వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం "స్టాప్ డయేరియా" పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 31వ తేదీ వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో అస్వస్థతను తగ్గించడానికి, డయేరియా నిర్మూలనకు, శిశు మరణాలు సంభవించకుండా చేసేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అందజేస్తారని, ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా వాడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేసి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందు బాటులో ఉంచాలని అన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంఈఓ లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. శుభ్రమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి విషయాలను గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది పై ఉందని అన్నారు.అనంతరం ఈనెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు.





### - ప్రజావాణికి 263 దరఖాస్తులు

సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 263 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలి....

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు . సోమవారం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జిల్లాలో పెంచేందుకు వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పట్ల ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని, సబ్సిడీ, డ్రిప్ ఏర్పాటు, మొక్కలు నాటడం త్వరితగతిన జరిగిపోవాలని, రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు, రైతులకు సబ్సిడీ త్వరితగతిన అందించాలని అన్నారు.ప్రస్తుత సంవత్సరం 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకునేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 880 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు రైతులు ముందుకు వచ్చారని, వీరికి అవసరమైన మంజూరు ప్రక్రియ త్వరగా అందించాలని అన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట దిగుబడి అద్భుతంగా వస్తుందని, రైతుల వద్ద నుంచి కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారని, ప్రస్తుత సీజన్ లో 100 ఎకరాల వరకు ఆయిల్ పామ్ పంట దిగుబడి వస్తుందని అంచనా వేసామని తెలిపారు. 10 ఎకరాల కంటే ఎక్కువ భూములు ఉన్న రైతులను ముందు టార్గెట్ చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారికి లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖకు సూచించారు.వర్షా కాలంలో రైతులకు అవసరమైన ఎరువులు




విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలని, ప్రతి మండల కేంద్రం పరిధిలో ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి రైతు వేదిక వద్ద రేపు సాయంత్రం 5 గంటలకు జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి కనీసం 300 మంది రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిని ప్రకటించిన అధిష్టానం

## - రాయికల్ మండల బీజేపీ అధ్యక్షుడు గా ఆకుల మహేష్

**సూర్య,రాయికల్**

ఈనెల 21న "సూర్య" దిన పత్రిక లో "మండల అధ్యక్ష పదవి పట్ల ఊగిసలాట"నాయకుల్లో నైరాశ్యం,కార్యకర్తల్లో అయోమయం,బీజేపీ అధిష్టానం స్పందించాలంటున్న కార్యకర్తలు" అనే శీర్షికన వార్త కథనం ప్రచురితమైంది.కాగా ఇట్టి కథనానికి స్పందించిన బిజెపి అధిష్టానం సోమవారం రాయికల్ మండల బిజెపి అధ్యక్షుడిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. రాయికల్ మండల బీజేపీ అధ్యక్షుడు గా ఆకుల మహేష్ రాయికల్ మండలంలోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపిటిసి, పార్టీ సీనియర్ నాయకులు ఆకుల మహేష్ ను మండల అధ్యక్షుడుగా నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు నియామక పత్రాన్ని మహేష్ కు అందజేశారు. మహేష్ ప్రస్తుతం బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా, మండల పార్టీ ఇంచార్జీ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నాడు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆకుల మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన ఎంపీ ధర్మపురి అరవింద్,జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,జిల్లా మాజీ అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ,నియోజక వర్గ ఇంచార్జీ భోగ శ్రావణి కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన నియామకం కు కృషి



**సూర్య ఎఫెక్ట్**

చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు వేణు, సీనియర్ నాయకులకు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ,కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా,గ్రామ గ్రామాన బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఉద్దేశ్యంతో జిల్లా లో ఉన్న విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో బాగంగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ సూచించారు. .మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నరు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని కోరారు.ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. మేము డ్రగ్స్ తీసుకోము, బంధుమిత్రులు ,చుట్టుపక్కల వారు ,స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం డైరెక్టర్ శ్రీధర్ రావు,స్కూల్ ప్రిన్సిపల్ రజిత, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి నిధుల కోసం కేంద్ర మంత్రి సంజయ్ కి వినతి

**సూర్య, హుజురాబాద్**

గ్రామాభివృద్ధి కోసం తమకు నిధులు కేటాయించాలని హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామస్తులు సోమవారం కేంద్ర మంత్రి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. లింగాపురం నుండి మాచినపల్లి వరకు గతంలో మట్టి రోడ్డు మంజూరు కాగా దానిని బిటిగా మార్చాలని, పోతిరెడ్డి పేట నుండి కనపర్తి గ్రామం వరకు నూతన బిటి రోడ్డు మంజూరు చేయాలని కోరగా కేంద్రమంత్రి సంజయ్ పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, తెలంగాణ బిసి సిటిజన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, మండల అధ్యక్షులు రావుల కుమార్, మాజీ సర్పంచ్ చందుపట్ల పరందాములు, మాజీ ఎంపిటిసి నరుకుడు సామేల్, ఎమ్మార్పీఎస్ నాయకులు దేవునూరి రవీందర్, కాలేశ్వరం సాల్మోన్, చొల్లేటి మల్లారెడ్డి, చెన్నోజు భద్రయ్య, నందిపేట పరమేశ్వర్, మంతెన సురేందర్, పోచంపల్లి సమ్మయ్య, దేవునూరి బాబు, మామిడి రమేష్, గూళ్ళ శ్రీనివాస్, పాడిశెట్టి రాజు, అయిలి సతీష్, జూపాక అమరేంద్ర చారి, బొలివేని రాజు, కంకణాల కుమార్, కంకణాల సదానందం తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య, తిమ్మాపూర్**

భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తూ, దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చి దిద్దేందుకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని , 11 ఏళ్ల మోడీ సర్కార్ దేశంలో క్రమశిక్షణ, సుపరిపాలన రెండింటిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కొత్త నిర్వచనాన్ని లిఖించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని 134 పోలింగ్ బూత్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలనుపురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి, మొక్కలు నాటారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర



వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి అన్ని మతాలు, కులాల ప్రజల హక్కులను సాధించడానికి, కాపాడడానికి బిజెపి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సామాజిక న్యాయం, జాతీయ ఐక్యత, ముక్కలుగా కనిపించని గొప్ప భారతదేశాన్ని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని,బిజెపి మోడీ ప్రభుత్వం ఆయన చూపిన బాటలోనే కొనసాగుతుందని తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల విడుదల చేయాలి

**- బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి**

**సూర్య, కరీంనగర్**

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని 2021-22 సంవత్సరం నుండి జిల్లా బీసీ సంక్షేమ శాఖలో 114 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.కళాశాలల



యామాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. దీనితో చివరి సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని అన్నారు.గత మూడు సంత్సరముల నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం మాత్రం నిధులు విడుదల అని ప్రకటన ఇస్తుం దే తప్ప అవి కళాశాలలకు మాత్రం రావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ మాటలు కోటలు దాటుతాయి తప్ప చేతలు మాత్రం గడప దాటటం లేదని ఎద్దేవా చేశారు. వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థులను అలాగే యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బియ్యని తిరుపతి,బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శులు రోహిత్, చింటు, జయ్, సాయి,తదితర బిసి విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..

**- 69 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**- పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య, పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్దే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.మండలం పెద్దకల్వల, పెద్ద బొంకూరు,దస్తగిరిపల్లి గ్రామాల్లో సోమవారం రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష



సాధింపు చర్యలకు ప్రజా ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ.31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లయ్య,బండారి రామ్మూర్తి,సందనవేణి రాజేందర్,కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్కుటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తంరెడ్డి,మిట్టపల్లి శ్రీకాంత్,మిట్టపల్లి కనకయ్య,శ్రీనివాస్ రెడ్డి,కట్కూరి సుధాకర్ రెడ్డి,డా.రమేష్,చెవుల తిరుపతి,సలేంద్ర రాజయ్య,ఉప్పు కొమురయ్య,వినోద్,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,ఉపసర్పంచులు,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వ ఃహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతుభరోసా నిధుల విడుదల పట్ల పాలాభిషేకం

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉంటూ రైతుభరోసా నిధులు విడుదల చేసి పూర్తి చేసిన సందర్భంగా నేను పాలాభిషేకం వీణవంక మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసిసి అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి వర్గ సభ్యులందరికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు నిర్వహించాలని తెలిపారు. గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించిందని, 16వ తేదిన ఈ నిధుల విడుదల ప్రారంభించామని, రేపటికి 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి అవుతుందని, కావున గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ హోదాలో ఉన్న నాయకులు అందరూ తప్పకుండా హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**సూర్య, వీణవంక/ శంకరపట్నం**

కేశవపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన తడిగొప్పుల సంపత్ తండ్రి మల్లయ్య అను వ్యక్తి మద్యానికి బానిసై ఆర్థిక సమస్యలతో ఈనెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించినట్లు మృతుడి భార్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని కేశవపట్నం ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య, వీణవంక/శంకరపట్నం:**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కేశవపట్నం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... కేశవపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన అనవేని కనుకయ్య తండ్రి రాజయ్య (75) అను వ్యక్తి ఈనెల 22న సాయంత్రం తాడికల్ బస్ స్టాండ్ నుండి తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా చింతిరెడ్డి సుధాకర్ రెడ్డి కారు తో వ్యక్తిని అతి వేగంగా వచ్చి ఢి కొట్టింది. కాగా ప్రమాద స్థలంలోనే మరణించినట్లు మృతుడి కొడుకు అనవేని శ్యామ్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా బలిదాన్ దివస్ కార్యక్రమం

**సూర్య, తిమ్మాపూర్**



జనసంఘ్ వ్యవస్థాపకులు, బీజేపీ సిద్దాంత కర్త, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్బంగా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో బలిదాన్ దివస్ కార్యక్రమం నిర్వహించి ముఖర్జీకి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు తమ్మణవేణి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ , బూత్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ , జంగ సునీల్ రెడ్డి,గొల్లపేల్లి మల్లేశం గౌడ్, తిరుపతి గౌడ్, మల్లెత్తుల అశోక్ ,అంజయ్య ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## రావి కోటేశ్వర్ ను పరామర్శించిన నాయకులు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు రావి కోటేశ్వర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కరీంనగర్ ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది నివాసం ఉంటున్న కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పలువురు కాంగ్రెస్ నాయకులు రావికోటేశ్వర్ ను పరామర్శించారు. మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఓరుగంటి కొమురయ్య గౌడ్, మొగిలి సదానందం, మాదాసు సతీష్ లు పరామర్శించారు.

# పంచాయతీ భవనాలను, మారుమూల గ్రామాల బిటీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్మోహన్

## - ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికిన ఆయా గ్రామాల ప్రజలు

**సూర్య,ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలాన్ని అభివృద్ధి చేయడం లో ఎనలేని కృషి చెయ్యడమే తన లక్ష్యమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు అన్నారు. గత పాలకుల హయాంలో అభివృద్ధి జరగక వెనుకబడి ఉందని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు సోమవారం ఎల్లారెడ్డి మండలంలోని సోమిర్యాగడ్ తండా బీటీ రోడ్డు, మౌలాన్ ఖేడ్ , వెళ్లుట్ల నుండి వెల్లుట్ల తండా, రేపల్లెవాడ వెంకటాపూర్ అగ్రహారం గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు అనంతరం అల్మాజీపూర్, మల్లాయిపల్లి గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు ఎమ్మెల్యేకు గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని గ్రామాలలో సీసీ రోడ్లు మురికి కాలువల





నిర్మాణాలతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్,మాజీ జడ్పిటిసి సామెల్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాదె తిరుపతి, మైనార్టీ యువ నాయకులు , అజార్, పాషా, సత్యనారాయణ, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**సూర్య పెగడపల్లి**



భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు, రాజకీయ నాయకుడు విద్యావేత్త శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, మద్దులపల్లి గ్రామంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామాలలో నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల పాలన, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం, వీధి దీపాలు, సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లలో సగం వాటా, కరోనా టైంలో ఫ్రీ వ్యాక్సిన్, ఉపాధి హామీ పథకంలో ఇస్తున్న డబ్బులు, తెలంగాణ గవర్నమెంట్ లో ప్రతి పథకంలో సగం వాటా కేంద్ర ప్రభుత్వానిదేనని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం, కన్వీనర్ గంగుల కొమురవెల్లి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింద అనసూయ, ప్రధాన కార్యదర్శులు, కొత్తూరి బాబు, షేర్ అంజన్న, పెంట నరేందర్, కాకర్ల సతీష్,తడగొండ అంజన్న, కాసెట్టి రాజు, భోగ లతీష్,మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి, మన్నే రమేష్, పోరెడ్డి మల్లేష్, నిఖిల్ గౌడ్, బీరయ్య చింతకింది రఘు, బైరా హరీష్, ఉప్పులేటి రమేష్, తిరుమల్ రెడ్డి, నందగిరి అనిల్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన లో యువత ముందుండాలి

## -బండ్ల భాస్కర్

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మాదక ద్రవ్యాల నివారణ అవగాహన సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన వచ్చే అనారోగ్య సమస్యలను వివరించారు.కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ సభ్యుడు బండ్ల భాస్కర్ మాట్లాడుతూ డ్రగ్స్ మరియు మద్యం తాగడం అనేది ఒక వ్యసనంగా మారడం అనేది జబ్బు లాంటిదని దానికి విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు, కళాశాల అధ్యాపకులకు తెలియజేసి సమాజంలో డ్రగ్స్ అరికట్టడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన రైతు కుటుంబానికి,రైతు బీమా చెక్కు అందజేత

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని యూసఫ్ నగర్ గ్రామానికి చెందిన రైతు రుద్ర వేణి చిన్న పోశయ్య ఇటీవలే అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణిం చగా ఈవిషయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగ్ రావు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన నర్సింగ్ రావు స్పందించి మండల జిల్లా వ్యవసాయ అధికారులతో ఆ రైతు కుటుంబానికి ఐదు లక్షల రూపాయల రైతు బీమా డబ్బులు త్వరగా మంజూరు చేయాలని తెలపడంతో ఐదు లక్షల రూపాయలు రైతు నామిని ఆయన రుద్ర వేణి భూమక్క ఖాతాలో జమ కావడం జరిగింది. అట్టి రైతు బీమా చెక్కును నర్సింగ్ రావు సూచన మేరకు రైతు ఇంటికి స్వయంగా వెళ్లి అందజేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుగ్గిళ్ళ ప్రియాంక, ముక్కెర లింబాద్రి. ఈ సందర్భంగా రైతు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న మాకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల బీమా అందించడం వల్ల మా కుటుంబం నిలబడిందన్నారు. త్వరగా బీమా డబ్బులు వచ్చేందుకు కృషి చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులకు, జువ్వాడి నర్సింగ్ రావు కి ధన్యవాదాలు తెలిపారు.

# 2వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

## -డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణ కేంద్రంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో 2 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భువనేశ్వర్ మాట్లాడుతూ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7,8 న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భూమేశ్వర్ పిలుపునిచ్చారు. అనంతరం సభకు 2వ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోనుగురు హన్మంత్,ఆరెల్లి జీవన్, దువాస లక్ష్మీనారాయణ, మోతే గంగ భవాని, బుధవ్వ,జువ్వ అనురాధ,కొండా రాజయ్య, ప్రభాకర్, గంగానార్సయ్య, ప్రవీణ్, లావణ్య, లక్ష్మి. స్వప్న, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు


**సూర్య ఎండపల్లి**



మండలంలోని పాత గూడూరు వెళ్ళే దారిలో వంతెన సమీపంలో వాహనాలను పోలీసులు వాహనాలను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. మద్యం తాగి వాహనాలను నడప రాదని, పోలీస్ సిబ్బంది పేర్కొన్నారు.సతీష్, హర్ష రాజు, వెంకట్ రెడ్డి, నూనె కుమార్, పాల్గొన్నారు

# యువతి వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ రూ.10 వేలు ఆర్థిక సాయం

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గంలో పేదవారికి అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి మరో మారు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే నిరుపేదలకు అండగా ఉంటూ వస్తున్న వ్యాళ్ళ హరీష్ రెడ్డి తాజాగా సోమవారం ఓ నిరుపేద కుటుంబానికి నేనున్నాను అంటూ అండగా నిలిచారు. ఇక్కడి ఎనిమిదవ డివిజన్ కు చెందిన సయ్యద్ ఖాసిం అనే లారీ డ్రైవర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో ఇంటికే పరిమితమయ్యాడు. సయ్యద్ ఖాసిం కుమార్తే వివాహానికి సాయం అందించాలనే ఒక గొప్ప ఆలోచనతో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎండి.జాహిద్ పాష ఆధ్వర్యంలో తాజా మాజీ కార్పొరేటర్ ఎన్.వి.రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను చేతుల మీదుగా ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ వ్యాళ్ళ హరీష్ రెడ్డి విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా నిలుస్తున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలిసిన ఆయన రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి అందరికి అండగా నిలుస్తారని అన్నారు. రామగుండం నియోజకవర్గంలోని నిరుపేదలకు అండగా నిలుస్తున్న వ్యాళ్ళ హరీష్ రెడ్డి కి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని ఆ యువతి కుటుంబ సభ్యులు కోరడం కనిపించింది. ఇంకా ఈ కార్యక్రమంలో మునుకుంట్ల కృష్ణస్వామి, పొలాడి శ్రీనివాసరావు, డాక్టర్ కరుణాకర్, బోట్ల పోచం, నడిపెల్లి సాయి, అడ్డగట్ల గోపి, సయ్యద్ అక్బర్, నూతి రాజ్ కుమార్, సజ్జు, ఆరిఫ్, యాకూబ్, కోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్ అందచేత

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం జిల్లాలపల్లి గ్రామానికి చెందిన చొప్పరి ఓదెలు గత ఏడాది క్రితం ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో చిల్డ్రన్ ప్లాన్ కింద స్మార్ట్ స్కాలర్, ప్లాటిన ప్లస్ అనే పాలసీ లను తీసుకున్నారు.

ఇటీవల అనారోగ్యం తో వారు మరణించారు. కుటుంబ పెద్ద మరణం తో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకి గురి కాగా అతను కట్టిన ఒక్క సంవత్సరం లక్ష రూపాయలు ప్రీమియం తో 1050000 (పది లక్షల యాభై వేల రూపాయల) ఇన్సూరెన్స్ కవరేజ్ చెక్ ను వారి సతీమణి చొప్పరి కృష్ణవేణి కి అందించారు. దానితో పాటు ఎస్.బి.ఐ స్మార్ట్ స్కాలర్ ప్లాన్ లో మిగతా నాలుగు ప్రీమియం లను ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు మాఫీ చేసి బాండ్ ను అందించారు. కుటుంబ పెద్ద మరణం తర్వాత ఇన్సూరెన్ తో పాటు పాలసీ మిగతా ప్రీమియం లు మాఫీ అయ్యేలా ఉండడం వారికి కాస్త ఊరట ని ఇచ్చిందనీ, పిల్లల చదువు, కుటుంబ బాధ్యతా చూసుకోవడానికి ఆర్థికంగా బలాన్ని ఇచ్చిన ఎస్.బి.లైఫ్ ఇన్సూరెన్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ మురళి మోహన్, యూనిట్ మేనేజర్ బీచుపల్లి రమేష్, ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైసర్ లు ఉప్పాల అశోక్, మేకల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లో పేదవారి ఇంటి కల నెరవేర్చాలని ఇందిరమ్మ ఇంటి నిర్మాణం లో భాగంగా 30 వ వార్డులో సభ్యుల ఇందిరమ్మ ఇల్లు కొరకు ముగ్గు వేయడం జరిగింది.ఈ ఇల్లు మంజూరు కొరకు తోడ్పడిన. జువ్వాడి నరసింగరావు, కృష్ణ,తిరుమల గంగాధర్ తరుపున వారి తరుపున కృత్షతలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యం ఎ నయీం, కాంగ్రెస్ పార్టీ 30వ వార్డు ఇన్చార్జి ఎంబేరి సత్యనారాయణ, పట్టణ మహిళ అధ్యక్షురాలు మచ్చ కవిత, వార్డు ఆఫీసర్ ముహమ్మద్ మరియువార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన దుంపెట మల్లయ్య కు మంజూరైన రూ14.000 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుడిసే జితేందర్ యాదవ్ ఇవ్వడం జరిగింది. మాజి మంత్రి జీవన్ రేడ్డి సహాయ సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి చెక్కు మంజూరు కాగా లబ్ధిధారుకు అందజేసినట్టు ఆయన వివరించారు.

# మంథని ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దడమంటే ఏంటో మంత్రి జవాబు చెప్పాలె

**- ప్రశ్నించే వారిని వీధికుక్కలంటూ మాట్లాడటం ఆయన అవివేకమే**

**- నడిబొడ్డున ఉన్న జేబీఎస్ స్కూల్‌ను ఎందుకు పూర్తి చేయట్లేదు**

**- జేఎన్‌టీయూ, ఐటిఐ కళాశాలల్లో మంథని విద్యార్థులకు ప్రత్యేక కోటఉంటుందా**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**సూర్య మంథని**

మంథని ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దడం అంటే ఏంటో మంత్రి జవాబు చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. సోమవారం మంథని పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జేబీఎస్ బాలుర పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మంథనిలో ఓ ఐటీ కంపెనీ ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా మంథని ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రంగా ముందుకు తీసుకెళ్లడమే నా అడుగు, నా ఆలోచన అన్నాడని, పిచ్చికుక్కల్లా మొరిగే వాళ్ల కోసం కాదంటూ మాట్లాడాడని ఆయన తెలిపారు. మంథని ఎమ్మెల్యే మొదటిసారి ఎమ్మెల్యేగా అయినట్లు, ఇప్పటి వరకు, ఎమ్మెల్యే పదవంటే తెలియనట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మంథని నియోజకవర్గంలో దాదాపు 80వేల మంది చైతన్యవంతులయ్యారని, అందులో 72వేల మంది తనకు ఓట్లు వేయగా బీజేపీ, బీఎస్పీలకు మిగతావాళ్లు ఓట్లు వేశారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నించే వారిని వీధుకుక్కలంటూ మాట్లాడటం ఎమ్మెల్యే అవివేకానికి నిదర్శనమన్నారు. ఉన్నత విద్యావంతుడిగా, మాజీ స్పీకర్ కొడుకై ఉండి ప్రతిపక్ష నాయకుడి ఇంట్లో గంజాయి పెట్టించి ఆ కుటుంబాన్ని నాశనం చేయాలని చూసిన వారిని ఎమంటారని ఆయన ప్రశ్నించారు. 20ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఆ కుటుంబానికి సేవ చేసి అన్నం పెట్టిన కిషన్‌రెడ్డి ఇంట్లోనే గంజాయి పెట్టించాలనే ఆలోచన చేశారని, అలాంటి వాళ్లకే ఆ మాటలు వర్తిస్తుందన్నారు. మంథని ఎమ్మెల్యే తన ఉపన్యాసాల్లో మంథనికి స్కూళ్లను, కళాశాలలను తీసుకోచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని, మంథనికి తీసుకువచ్చిన జేఎన్‌టీయూ ఐటిఐ ల తో మంథని విద్యార్థులకు ఏం ప్రయోజనం చేకూరుతుందని ఆలోచన చేయాలన్నారు. జేఎన్‌టీయూ, ఐటిఐ కళాశాలలో కౌన్సిలింగ్ జరిగితే ఎక్కడెక్కడో విద్యార్థులు వచ్చి చదువుకుంటారే తప్ప మంథని విద్యార్థులకు ప్రత్యేక కోటా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మీకు మీ కుటుంబానికి ఓట్లు వేసిన మంథని బిడ్డలు వంద శాతం చదువుకునేది ఇలాంటి ప్రాథమిక పాఠశాలల్లోనే అని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా జేబీఎస్ స్కూల్‌కు బిల్డింగ్ మంజూరీ చేయించి నిర్మాణం పూర్తి చేయించామని, అయితే ఈ బిల్డింగ్‌కు రంగులు వేసి బాత్‌రూం, ప్రహరీ గోడను నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడంలో మంథని ఎమ్మెల్యే విఫలం అయ్యారని అన్నారు. మంథని నడిబొడ్డున ఉన్న జేబీఎస్ స్కూల్ ను వినియోగంలోకి తీసుకురాలేని వాళ్లు ఈ ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రాలుగా ఎలా తీర్చిదిద్దుతారని ఆయన ప్రశ్నించారు. మంత్రిగా అయి 17నెలల కాలంలో రెండు అకాడమిక్ సంవత్సరాలు వచ్చాయని, ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. గతంలో తాము తీసుకువచ్చిన అభివృద్ధి పనులనే పూర్తి చేయనోళ్లు ఇంకా ఏం అభివృద్ధి చేస్తరో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇసుక, మట్టి దోపిడిపై ఉన్న శ్రద్ధను ఈ ప్రాంత పేద బిడ్డల చదువులపై చూపించాలని, డబ్బు సంచులతో వచ్చి మళ్లీ మంచోడు, చదువుకున్నోడనే ముసుగులో ప్రజలను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం...

**- అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం**

**- జూన్ 20, 2025 నుండి జూన్ 26, 2025 వరకు అవగాహన వారం**

**- మొక్కలు నాటిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని (ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం) పురస్కరించుకుని, కరీంనగర్‌లో వారం రోజుల పాటు (జూన్ 20 నుండి జూన్ 26 వరకు) అవగాహనా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం సీటీసీ (కమీషనరేట్ ట్రైనింగ్ సెంటర్)లో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మొక్కను నాటారు. ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా, హైదరాబాద్‌లోని TGANB డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా పలు సూచనలు చేశారు.




ఈ సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, TGANB విద్యా శాఖ, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు & ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం (DEPWD SC & TGP) తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) సహకారంతో "నాషా ముక్త్ భారత్ అభియాన్ (NMBA) కింద రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ముఖ్యంగా యువత, విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, పోరాడటానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్య కార్యకలాపాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. జూన్ 20, 2025 నుండి జూన్ 26, 2025 వరకు అవగాహన వారం నిర్వహిస్తున్నందున, కరీంనగర్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ప్రచారం, కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ రోజు (సోమవారం) మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా స్థానిక సీటీసీలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సీటీసీ వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్, సీసీఆర్బి ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, సరిలాల్, శ్రీనివాస్, తిరుపతి, శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

**..సూర్య బోయినపల్లి.**

భారతీయ జనతా పార్టీ తరపున గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకుని బోయినపల్లి తడగొండ గ్రామంలో 11 మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సింగరి వెంకటేష్ ,ఎడపల్లి చంద్రయ్య, సీనియర్ నాయకులు మిలుకుల శ్రీనివాస్ ,బుర్ర జలంధర్ ,పొన్నం అంజయ్య, ఎడపెల్లి మహేష్ పాల్గొన్నారు.



# మట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

**సూర్య ఎలిగేడు**



మట్టిని అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ యాకన్నా అన్నారు. సోమవారం కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లో ఎక్స్కవేటర్, ట్రాక్టర్ యజమానులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని 12 గ్రామాల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలకు వెనుకడుగు వేసే ప్రసక్తే ఉండదన్నారు. ఎవ్వరికైనా చెరువు, ఎర్ర మట్టి అవసరం ఉంటే ప్రభుత్వ నిబంధల మేరకు అనుమతులు తీసుకవాలని ఆయన సూచించారు. ఇప్పటికే చాలా సార్లు ట్రాక్టర్, జెసిబి యజమానులను హెచ్చరిన పద్ధతులు మార్చుకోవడం లేదన్నారు. అందరు సహకరించి వాల్టా చట్టం పరిధిలో నడుచుకోవాలన్నారు. ఈ సమావేశం లో ఎస్ ఐ సత్య నారాయణ, ఎ ఎస్ ఐ రాంచంద్రం, ఆర్ ఐ లు జయ లక్ష్మి, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు ఎంపీడీవో కార్యాలయంలో మండల ట్రాక్టర్ మరియు జెసిపి యజమానులకు మట్టి మరియు ఇసుక అక్రమంగా తరలించకూడదని తగు సూచనలు చేయడం జరిగినది తరలింపు పై నిర్వహించ బడింది అట్టి కార్యక్రమంలో ట్రాక్టర్, జెసిబి యజమానులు సుల్తాన్ పూర్ తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు హాజరైన అధికారులు యాకన్న, తహశీల్దార్,ఎస్ ఐ సత్యనారాయణ, ఏ ఎస్ ఐ రాంచంద్రం జయలక్ష్మి గిర్దావర్ చంద్రశేఖర్, గిర్దావర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతిలేని పాఠశాల పై కేసు నమోదు చేయాలి

**-రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రాజేష్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా విద్యార్థుల నుండి అడ్మిషన్లు స్వీకరిస్తున్న ఐడియల్ పాఠశాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని అమర్ నగర్ సురభికాలనిలోని నూతన భవనంలో ఐడియల్ పేరుతో పాఠశాల ఏర్పాటు చేశారని, అయితే ఆ భవనంలో పాఠశాలను కొనసాగించడానికి మాత్రం విద్యాశాఖ అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. విద్యాశాఖలోని కొంతమంది అవినీతికి పాల్పడి పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని, అధికారుల బలహీనతను అడ్డంపెట్టుకొని పాఠశాల యాజమాన్యం యధేచ్చగా అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల భవనం సైతం నిబందనలకు విరుద్ధంగా ఉందని ఇదే విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా భవన యజమానికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. విద్యాశాఖ, మునిసిపల్ అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తోందని, పెద్దఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడ్డట్టు భావించాల్సిన పరిస్థితి తలెత్తిందని రాజేష్ ఆరోపించారు. భవిశ్యత్తులో పిల్లకు ప్రమాదాలు జరిగినా, విద్యా సంవత్సరం నష్టపోయినా సంభంధిత అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. అధికారులు స్పందించి పాఠశాల, భవన యజమానిపై తగుచర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రీయ హిందూ పరిషత్ ఆద్వర్యంలో భారీ ఉద్యమాలకు పిలుపునిస్తామని రాజేష్ స్పష్టం చేశారు.

## దేశ సమైక్యత సమగ్రత సాధకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ

**- బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షుడు కూసుకుంట్ల రవీందర్ రెడ్డి**

**సూర్య జూలపల్లి**



దేశ సమగ్రత కోసం సమైక్యత సాధనకు బలిదానం చేసిన మహానీయుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షుడు కూసుకుంట్ల రవీందర్ రెడ్డి కొనియాడారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్,వర్ధంతి సందర్భంగా రవీందర్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ 370అర్టికల్‌కు వ్యతిరేకంగా డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఉద్యమించి జమ్మూ కాశ్మీర్ లో అరెస్ట్ చేయబడి, జైల్లోనే బలిదానం కావడం జరిగిందన్నారు. 75ఏండ్ల తర్వాతా ఆయన స్థాపించిన జన్‌సంఘ్ నుంచి ఏర్పడిన బీజేపీ 370 అర్టికల్ రద్దు చేసి శ్యామ్‌ప్రసాద్ జీవితాశయాన్ని నెరవేర్చిందన్నారు.. అలాగే జమ్మూ కాశ్మీర్ లో జిన్నా రాజ్యాంగాన్ని రద్దు చేసి, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రధాని మోదీ అమలు చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో పార్టీ శ్రేణులు దేశం కోసం పనిచేయాలన్నారు.

# పోలీసులపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలు దురదృష్టకరం

## - అరాచక శక్తుల ఆగడాలను అడ్డుకుంటే పోలీసులపై అవినీతి ముద్ర వేస్తారా
## - తెలంగాణ పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. గోపిరెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

లంచం తీసుకోకుంటే పోలీసులకు నడవదని, పోలీసులేమీ శుద్ధపూసలు కాదని, తెల్లారి లేస్తే బల్లకింద చెయ్యి పెట్టకుండా వారికి నడవదని, మనం వాళ్లకు భయపడాల్నా, వాళ్ళు మనకు భయ పడాల్నా తేల్చదని, సమాజంలో జరుగుతున్న దందాలపై మా నాయకులు దృష్టి పెడితే ఒక్క పోలీసూ విధుల్లో ఉండరు" అని బెదిరింపు ధోరణిలో మాజీ మంత్రి ఈశ్వర్ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. గోపిరెడ్డి అన్నారు. సోమవారం గోపిరెడ్డి మాజీ మంత్రి ఈశ్వర్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. దందాలను అరికట్టడంలో, అవినీతిని కట్టడిచేయడంలో, శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసు అంకిత భావంతో పనిచేస్తుందన్నారు. ఆ క్రమంలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలిపారు. తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేశారనీ, ప్రజలకు అండగా నిలబడడంలో పోలీసు వ్యవస్థ ఎన్నడూ వెనకడుగు వేయదనీ, అదే సమయంలో ఎవరి బెదిరింపులకూ పోలీసు వ్యవస్థ భయపడదని చెప్పారు. మీ ప్రభుత్వంలో పనిచేసిన పోలీసులేమే కదా! భారత దేశంలోనే అత్యంత సమర్ధులైన పోలీసులని మీరే చెప్పారు కదా! మీ అధికారం పోగానే పోలీసులను అవినీతి పరులుగా ముద్రలు వేయడం సబబేనా? ఈ వ్యాఖ్యలు మీ రెండు నాల్కల ధోరణిని బయటపెడుతున్నాయని గోపిరెడ్డి ధ్వజమెత్తారు. మొత్తం పోలీసులను తప్పు పడుతున్న మీ ప్రజాస్వామిక ఆలోచనలను అనుమానించాల్సి వస్తుందన్నారు. పోలీసులపై, వారి కుటుంబ సభ్యులపై మీరు వేసిన ముద్ర అమానవీయమైనదని,అవినీతి పరులు ఎవరైనా ఉంటే మీరు నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.మీ అవకాశవాద రాజకీయాలకు పోలీసులను బాధ్యులను చేయవద్దని, మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మాజీ మంత్రి ఈశ్వర్ కు గోపిరెడ్డి సూచించారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో సోమవారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఘన ంగా నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి పల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీ య వాదమే పునాదిగా, భారతీయ సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి అని అన్నారు. పటిష్ఠ జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన మహనీయులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, మాజీ అధ్యక్షు డు కంటే సత్య నారాయణ, సీనియర్ నాయకులు బండ అంజయ్య, బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, కథలాపురం మహేష్, కషోజీ ప్రతాప్, కల్లెడ ప్రతాప్,సునీల్, కోడిపల్లి అనిల్, వినోద్, రాజ శేఖర్,సాంతారామ్,రాజు, రాజేష్, సాయి రెడ్డి, లింగామూర్తి, శివ తదితరులు ఉన్నారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**సూర్య సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో రామగుండం-3, ఆడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ, రామగుండం-3 ఏరియా ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్ అన్నారు. సోమవారం స్థానిక స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించనున్న ఉచిత సోలార్ టెక్నీషియన్ శిక్షణా తరగతులను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ, రామగుండం-3 ఏరియా ఎస్వోటు జిఎం ఏ.రామ్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.టి.సి మేనేజర్ సుజీత్, డివిఇ శ్రీనివాస్, శిక్షకులు తేజావత్ అశోక్ పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రముఖ జాతీయవాద నేతల్లో ముఖ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకల్ని భారతీయ జన జన సంఘ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల జిల్లా బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. శ్యాంప్రసాద్ చిత్రపటానికి పలువురు పూలమాల లు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూహిందూ ముస్లింలకు ఒకే పౌరస్మృతి ఉండాలని ఉద్ఘాటించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఆధునిక హిందుత్వ హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించి 1951లో భారతీయ జన సమితి పార్టీని స్థాపించాడని అన్నారు.దేశంలో తొలి హిందూ వాద పార్టీని శ్యాంప్రసాద్ ముఖర్జీ స్థాపించినట్లు తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం జహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశాడని గుర్తు చేశారు.ఒకే దేశం ఒకే ప్రధాని అనే నినాదంతో ముందుకు సాగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన గోపి, ఆడెపు రవీందర్,గరిపెల్లి ప్రభాకర్,దుమాల శ్రీకాంత్, సంద్యాల వెంకటేష్,నాగుల శ్రీనివాస్,కర్నె హరీశ్, వేముల వైశాలి,లింగంపల్లి శంకర్,బర్కం నవీన్, శ్రీనివాస,క్రాంతి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం రోజు యూకేజీ, ఒకటవ తరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఎన్ వెంకటేష్ అనే ఉపాధ్యాయుడు తన కూతురు విశ్వజ్ఞను మూడవ తరగతిలో మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ల సమక్షంలో చేర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ తన కూతురును తను విధులు నిర్వహిస్తున్న పాఠశాలలో చేర్పించి మిగతా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ఈ సందర్భంగా పోషకులు మాట్లాడుతూ మధ్య తరగతి, పేద బడుగు బలహీనవర్గాల పిల్లల చదువులు బాగుండాల ంటే ప్రభుత్వ జీవో ప్రకారం ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న పాఠ శాలకు సంబంధించిన గ్రామాలలో ఉంటూ విద్యాబోధన చేసినట్లయితే విద్యారుల భవిష్యత్తు బాగుంటుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల సీఆర్పి చింతకింది చంద్ర శేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై.

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల ఎస్సైగా గీత సోమవారం బాధ్యతలు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై పి.దత్తాద్రి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంకు బదిలీ చేస్తూ జగిత్యాల జిల్లా అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జగిత్యాల పట్టణం పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గీతను సాధారణ బదిలీల్లో భాగంగా సారంగాపూర్ మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గీత కు అభినందనలు తెలిపారు.

## మంత్రిని కలిసిన సారంగాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను హైదరాబాద్ నగరంలోని క్యాంప్ కార్యాలయంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి తో కలిసి సారంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు భేతి పూర్ణచందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్ర సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సారంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ను శాలువా కప్పి సన్మానించారు.

## ఇన్స్పైర్ అవార్డ్స్ - మానక్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పాఠశాల స్థాయి విద్యార్థుల మేధస్సు పదును పెట్టడానికి, వారిలోని వినూత్న ఆలోచనలు బహిర్గతం చేసి నూతన ఆవిష్కరణలు కనిపెట్టడానికి, సమాజంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడానికి ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ ఒక వేదికగా పనిచేస్తోంది. జిల్లా లోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల నుండి ఇన్స్పైర్ అవార్డుల కొరకు నామినేషన్ల స్వీకరణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,జిల్లా విద్యాధికారి కె రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. 6వతరగతి నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనాలన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యా యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యా ర్థులు ప్రాజెక్టులు తయారు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సి వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్ , జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సన్మానం

**సూర్య బోయినపల్లి.**



గత పది ఫలితాల్లో జడ్పిహెచ్ఎస్ బోయినపల్లి పాఠశాల లో చదివిన మొదటి, రెండవ స్థానాలు పొందిన కావ్య, అనుష్క లను పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో సన్మానించి, షీల్డ్తో సత్కరించడం జరిగింది.. కార్యక్రమం ముఖ్య అతిథిగా తహసిల్దార్ నారాయణ రెడ్డి హాజరు.అయ్యారు.మరియు చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ చేర్మెన్ రిటైర్డ్ ఎంఈఓ రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల లో చదివే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుంది, అనీ నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారు అనీ వారి సేవలు విద్యార్థులు ఉపయోగించుకోవాలి అనీ తెలియ జేశారు.. కార్యక్రమం లో ఇంకా ఉపాధ్యాయులు. సి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంనకు పాఠశాల హెడ్ మాస్టర్ భూమయ్య అధ్యక్షులు గా వ్యవహరించి ముందుండి నడిపించారు. అదే విధంగా ప్రభుత్వపాఠశాలలో చదివిన విద్యార్థులకు ఐఐటి సీట్స్ వస్తాయి. ఈ సందర్భంగా తెలియ జేశారు.

## టీబి ముక్త్ భారత్‌లో భాగంగా వైద్య పరీక్షలు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని అంబారిపేట గ్రామంలో సోమవారం .టీబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, ప్రారంభించారు. వైద్య అధికారులు టీబి లెప్రసీ హెచ్ఐవి, హైపర్ టెన్షన్ డయాబెటిస్ లకు సంబంధించినటువంటి స్క్రీనింగ్ పరీక్షలు నమూనాలు సేకరించి రోగికి మందులు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మండల వైద్యాధికారి డాక్టర్ పి.లవకుమార్ , సూపర్వైజర్ శ్రీనివాస్ మనోరమ, ఏఎన్ఎం బుచ్చమ్మ , విజయలక్ష్మి ఎస్ టి ఎల్ ఎస్ మన్మోహన్, హెల్త్ అసిస్టెంట్ శీను,ఆశాలు విజయ లక్ష్మీ , ఎస్ లక్ష్మి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.